# ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశాన్ని ఏ రోజున నిర్వహించారు?

1) 1950, జనవరి 26 2) 1950, జనవరి 14

2) 1950, జనవరి 24 4) ఏదీకాదు

**2.** సుప్రీంకోర్టు ఏర్పాటును గురించి తెలిపే అధికరణ-

1) 124(1) 2) 324(1) 3) 154(1) 4) 144(1)

**3.** వెనుకబడిన తరగతుల్లో క్రిమిలేయర్‌ను గుర్తించడానికి ఎవరి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశారు?

1) పి.ఎ. సంగ్మా 2) జీవన్ రెడ్డి 3) రామనందన్ 4) ఎస్.ఎం. కృష్ణ

**4.** 'షెడ్యూల్డు కులాలు' అనే పదాన్ని తొలిసారిగా ఉపయోగించింది ఎవరు?

1) సైమన్ కమిషన్ 2) లా కమిషన్ 3) అంబేడ్కర్ 4) గాంధీజీ

**5.** అటార్నీ జనరల్ రాజీనామా చేయాలనుకుంటే ఎవరిని ఉద్దేశించి రాజీనామా పత్రం రాస్తారు?

1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి 3) స్పీకర్ 4) లోక్‌సభ సెక్రటరీ

**6.** ఒరిస్సా రాష్ట్రం పేరును 'ఒడిశా'గా ఎప్పుడు మార్చారు?

1) 2005 2) 2010 3) 2009 4) 2014

**7.** అడ్‌హాక్ కమిటీ అంటే-

1) తాత్కాలిక కమిటీ 2) శాశ్వత కమిటీ

3) అంచనాల సంఘం 4) పబ్లిక్ అకౌంట్స్ కమిటీ

**8.** రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశానికి తాత్కాలిక అధ్యక్షుడిగా ఎవరిని ఎన్నుకున్నారు?

1) జె.బి. కృపలాని 2) డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్

3) సచ్చిదానంద సిన్హా 4) బి.ఆర్. అంబేడ్కర్

**9.** ఆదేశిక సూత్రాల్లో అంతర్జాతీయ శాంతిభద్రతకు సంబంధించిన నిబంధన ఏది?

1) 48 2) 46 3) 51 4) 49

**10.** పార్లమెంటరీ లేదా కేబినెట్ తరహా ప్రభుత్వాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?

1) జర్మనీ 2) అమెరికా 3) బ్రిటన్ 4) ఆస్ట్రేలియా

**11.** భారతదేశంతోపాటు ఎన్ని సంస్థానాలకు బ్రిటిష్ ప్రభుత్వం స్వాతంత్ర్యం ప్రకటించింది?

1) 562 2) 564 3) 566 4) 568

**12.** సుప్రీంకోర్టు రెండో ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

1) బి.పి. సిన్హా 2) ఎం. పతంజలి శాస్త్రి

3) కె. సుబ్బారావు 4) ఎం.సి. మహాజన్

**13.** వయోజన ఓటింగ్ హక్కు అర్హతను 21 నుంచి 18 సంవత్సరాలకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా తగ్గించారు?

1) 72 2) 73 3) 51 4) 61

**14.** 'భారత రాజకీయాలు – పునర్ నిర్మాణం' గ్రంథ రచయిత ఎవరు?

1) శివరావ్ 2) జయప్రకాష్ నారాయణన్ 3) పుచ్చలపల్లి సుందరయ్య 4) ఎం.ఎన్. రాయ్

**15.** మొదటి 'జాయింట్ పార్లమెంటరీ కమిటీ'ని ఏ అంశంపై వేశారు?

1) 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం 2) హర్షద్ మెహతా కుంభకోణం 3) బోఫోర్స్ కుంభకోణం 4) స్టాక్ మార్కెట్ కుంభకోణం

**16.** ఆదేశిక సూత్రాలను శాసన వ్యవస్థకు 'కరపత్రాలు'గా అభివర్ణించింది ఎవరు?

1) నసీరుద్దీన్ 2) ఎం.సి. సెతల్వాడి 3) కె.సి. వేర్ 4) బి.ఆర్.అంబేడ్కర్

**17.** రాజ్యాంగంలోని ఏ నిబంధన ప్రాథమిక హక్కులకు మూలం లాంటిది?

1) 17వ 2) 18వ 3) 19వ 4) 21వ

**18.** ప్రస్తుతం ప్రాథమిక విధుల్లో ఎన్ని అంశాలు ఉన్నాయి?

1) 9 2) 10 3) 11 4) 12

**19.** హెవీ వెయిట్ ఛాంపియన్ మహ్మద్ ఆలీ ఏ వ్యాధితో మరణించారు?

1) న్యూమోనియా 2) పార్కిన్సన్ 3) అల్జీమర్స్ 4) ఎనీమియా

**20.** అంతర్జాతీయ పౌర విమానయాన రంగంలో భారత పౌర విమానయానం ఎన్నో స్థానంలో ఉంది?

1) 6వ 2) 9వ 3) 12వ 4) 15వ

**21.** 2016 మేలో జరిగిన ఎన్నికల్లో అసోం ముఖ్యమంత్రిగా ఎన్నికైన శర్బానంద్ సోనావాల్ ఏ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు?

1) వజీరా 2) మజులీ 3) దాదానగర్ 4) సిల్‌గురి

**22.** 2016లో బ్రిటన్ యువరాజు విలియం సందర్శించిన 'కజిరంగా నేషనల్ పార్క్' ఏ రాష్ట్రంలో ఉంది?

1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం 3) మేఘాలయ 4) మణిపూర్

**23.** బెర్లిన్‌కు చెందిన 'ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్‌నేషనల్ సర్వే' చేసిన సర్వేలో భారతదేశ పారదర్శకమైన సంస్థల్లో మొదటి స్థానంలో ఉన్నది-

1) భారతీ ఎయిర్‌టెల్ 2) టాటా కమ్యూనికేషన్ 3) ఐడియా సెల్యులార్ 4) ఎయిర్‌సెల్ కంపెనీ

**24.** ప్రపంచంలోని అతిపెద్ద చమురు వినియోగ దేశాలు, వాటి స్థానాలను జతపరచండి.

A) అమెరికా 1) 1
B) చైనా 2) 2
C) భారతదేశం 3) 3
D) జపాన్ 4) 4

1) A-4, B-2, C-3, D-1 2) A-1, B-2, C-3, D-4 3) A-4, B-3, C-2, D-1 4) A-3, B-1, C-4, D-2

**25.** మంగోలియాలో జరిగిన ప్రపంచ యూనివర్సిటీ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం పొందిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి ఎవరు?

1) వెన్నం జ్యోతిసురేఖ 2) ఎం. లక్ష్మి 3) ఎల్. కవిత 4) జి. లలితారాణి


www.eenadupratibha.net

**26.** ఇటీవల అంతర్జాతీయ హాకీ సంఘం ఛైర్మన్‌గా ఎన్నికైన భారతీయుడు ఎవరు?

1) మరియమ్మ కోషె 2) నరేంద్ర బాత్రా 3) అలెక్స్ కోఫెన్ 4) ఎవరూ కాదు

**27.** దేశంలో ప్రతి ఒక్కరిపై తలసరి రుణభారం ఎంతకు చేరిందని ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించారు?

1) రూ. 51,796 2) రూ. 52,796 3) రూ. 53,796 4) రూ. 54,796

**28.** శాంతి, అణు నిరాయుధీకరణపై ఐక్యరాజ్యసమితి ఇటీవల నిర్వహించిన పోటీలో మూడో బహుమతి పొందిన భారతీయ చిత్రకారిణి ఎవరు?

1) అంజలి చంద్రశేఖర్ 2) సుస్మితా చంద్రశేఖర్ 3) నవీనా చంద్రశేఖర్ 4) ఐశ్వర్యా చంద్రశేఖర్

**29.** మహిళా, శిశు హక్కుల కోసం పోరాడినందుకు 'నారీశక్తి పురస్కారం' ఎవరికి లభించింది?

1) రామలక్ష్మి 2) విజయ నిర్మల 3) వాణీ జయరాం 4) సీతాలక్ష్మి

**30.** జాతీయ మహిళా దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

1) మార్చి 8 2) ఫిబ్రవరి 13 3) ఫిబ్రవరి 10 4) జనవరి 12

**31.** ఏపీ ఫైబర్‌నెట్ అంతర్జాతీయ సేవలకు 15 Mbps వేగానికి నిర్ణయించిన రుసుం ఎంత?

1) రూ. 149 2) రూ. 99 3) రూ. 100 4) రూ. 199

**32.** ఇటీవల ప్రవేశపెట్టిన ఐఎన్ఎస్ ఖండేరి జలాంతర్గామిని ఏ దేశ సహకారంతో నిర్మించారు?

1) ఫ్రాన్స్ 2) రష్యా 3) ఆస్ట్రేలియా 4) స్పెయిన్

**33.** వస్తు సేవల బిల్లును రాజ్యసభలో ఆమోదించిన రోజు-

1) 2016, మే 31 2) 2016, ఏప్రిల్ 1 3) 2016, జులై 30 4) 2016, ఆగస్టు 3

**34.** 2017 జనవరిలో రాజ్‌కోట్ దగ్గరలోని కగ్వాడలో లక్షల మంది భక్తులు దేనికిగాను గిన్నిస్ రికార్డును సృష్టించారు?

1) కలసి జాతీయ గీతం పాడటంలో 2) మహా హారతి ఇవ్వడంలో

3) ఒక ఆనకట్ట వద్ద మానవహారం ఏర్పరిచినందుకు 4) అందరూ కలిసి నవ్వినందుకు

**35.** 2017 ప్రపంచ ఉపాధి, సామాజిక దృక్పథం ప్రకారం భారతదేశంలో 2017లో సుమారు ఎంత శాతం నిరుద్యోగం ఉంది?

1) 3.4% 2) 4.1% 3) 3.9% 4) 3.0%

**36.** ముంబయి జట్టు ఎన్నిసార్లు రంజీట్రోఫీని గెలుచుకుంది?

1) 41 2) 42 3) 39 4) 40

**37.** భారతదేశంలో 2015 – 16లో పంచదార ఎక్కువగా ఉత్పత్తి చేసిన రాష్ట్రం ఏది?

1) మహారాష్ట్ర 2) ఉత్తర్‌ప్రదేశ్ 3) పంజాబ్ 4) కర్ణాటక

**38.** ఐరోపా ఫుట్‌బాల్ లీగ్‌లో ఆడిన మొదటి భారత ఫుట్‌బాల్ క్రీడాకారుడు ఎవరు?

1) సందేశ్ ఝంగన్ 2) జి.ఎస్. సింధు 3) సునీల్ ఛెత్రి 4) ఎస్.ఆర్. నబీ

**39.** ఒడిశాలో 'గ్రీన్‌పాసెజ్' పథకాన్ని ఎవరికోసం ప్రారంభించారు?

1) దివ్యాంగ విద్యార్థులకు 2) అనాథ విద్యార్థులకు

3) వృద్ధులకు 4) గిరిజన మహిళా విద్యార్థులకు

**40.** ఇటీవల ఏర్పాటు చేసిన కొత్త సిల్కు మార్గం ఏయే దేశాలను కలుపుతుంది?

1) చైనా, ఇంగ్లండ్ 2) చైనా, జర్మనీ 3) చైనా, ఫ్రాన్స్ 4) చైనా, ఆస్ట్రియా

**41.** కేంద్ర ప్రభుత్వానికి పన్నేతర రాబడి ద్వారా లభించే ముఖ్యమైన మార్గం-

1) గనులు 2) అడవులు 3) నల్లమందు 4) రోడ్లు

**42.** 'దీర్ఘకాల స్థిరత్వ వృద్ధి' సిద్ధాంతాన్ని వృద్ధి పరిచిన వారెవరు?

1) హాన్‌సన్ 2) షుంపీటర్ 3) సాల్ 4) హారడ్ – డోమర్

**43.** బడ్జెట్ విశ్లేషణలో రెవెన్యూ రాబడుల కంటే మొత్తం వ్యయం ఎక్కువగా ఉండటాన్ని సూచించేది-

1) రెవెన్యూ లోటు 2) కోశ సంబంధ లోటు 3) బడ్జెట్ లోటు 4) ప్రాథమిక లోటు

**44.** భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి ప్రధాన కారణం-

1) అధిక జనసాంద్రత

2) మూలధన కొరత

3) వినియోగం కాని మానవ వనరులు, సహజవనరుల సహజీవనం

4) స్వల్ప తలసరి ఆదాయం

**45.** 'శ్రీవరి' సాగును ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా పాటిస్తున్నారు. అయితే SRI అంటే-

1) సిస్టమ్స్ ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్ 2) సిస్టమ్స్ ఆఫ్ రినోవేషన్ ఆఫ్ ఇరిగేషన్

3) సిస్టమ్ ఆఫ్ రీయూజ్ ఆఫ్ ఇరిగేషన్ 4) స్ప్రింక్లర్ రినోవేషన్ ఇంటెన్సిఫికేషన్

**46.** 'గోల్డ్‌స్టాండర్డ్'లో సర్దుబాటును వివరించేది-

1) ధర – నాణెం ప్రవాహ పద్ధతి 2) అస్థిర మారకపు రేటు

3) జాతీయాదాయంలో అసమానతలు 4) మారకపు రేట్లు

**47.** 20 సూత్రాల పథకాన్ని ఇందిరాగాంధీ ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1973 2) 1974 3) 1975 4) 1976

**48.** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1) సెప్టెంబరు 27 2) జూన్ 5 3) మార్చి 8 4) జులై 11

**49.** పంచాయతీ కార్యదర్శి నియామకం ఏవిధంగా ఉంటుంది?

1) ప్రత్యక్షం 2) పరోక్షం 3) ప్రత్యక్షం, పరోక్షం 4) ఏదీకాదు

**50.** దుర్గాపూర్ ఉక్కుపరిశ్రమను ఏ దేశం సహాయంతో స్థాపించారు?

1) యుకె 2) అమెరికా 3) రష్యా 4) పశ్చిమ జర్మనీ

**51.** హోలాండ్రిల్ జంతువులు అని వేటికి పేరు?

1) X – సహలగ్న జన్యువులు 2) Y – సహలగ్న జన్యువులు

3) 1, 2 4) ఆటోజోమ్స్

**52.** మలేరియాను కింది ఏ చెట్టు నుంచి సంగ్రహించిన ఔషదంతో నయం చేయవచ్చు?

1) సింకోనా 2) బెల్లడోనా 3) ఓక్ 4) అమాల్టస్

**53.** పోలియో వ్యాక్సిన్‌ను కనుక్కున్నది ఎవరు?

1) ఫ్రెడరిల్ గ్రాంట్ బాంటింగ్ 2) జోనాన్ ఎడ్వర్డ్ సాల్క్

3) కాథరిన్ ఫ్రాంక్ 4) జుడిత్ కెపెల్

**54.** వేరుశెనగను చేదుగా మార్చుటలో దానిపై శిలీంధ్రాలు విడుదలచేసే టాక్సిన్‌లను ఏమంటారు?

1) న్యూరో టాక్సిన్‌లు 2) అఫ్లో టాక్సిన్‌లు 3) హెటిరో టాక్సిన్‌లు 4) కీమో టాక్సిన్‌లు

**55.** టైఫాయిడ్‌కి సాధారణంగా ఉపయోగించే మందు-

1) సల్ఫాడ్రగ్ 2) క్లోరోమైసిటిన్ 3) క్లోరోక్విన్ 4) ఆస్కార్బిక్ ఆమ్లం

**56.** కొన్ని మొక్కల సాధారణ పేర్లు, శాస్త్రీయ నామాలను జతపరచండి.

A) బొప్పాయి 1) సైరస్ అరాటియం

B) కొబ్బరి 2) అనోనా స్క్వామోజా

C) సీతాఫలం 3) కోకస్ న్యూసిఫెరా

D) శెనగ 4) కారియా పపాయా

1) A-1, B-2, C-3, D-4 2) A-4, B-3, C-2, D-1

3) A-3, B-2, C-1, D-4 4) A-4, B-1, C-2, D-3

**57.** సరీసృపాల గుండెలో మూడు గదులుంటాయి. దీనికి సంబంధించి కింది ఏ సమూహంలో ఈ మినహాయింపు ఉంది?

1) మొసలి 2) పాము 3) బల్లి 4) తాబేలు

**58.** గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే ధమనులు ఏవి?

1) కఠోర 2) హెపటిక్ 3) కరోనరీ 4) పల్మనరీ

**59.** మానవ శరీరంలోని ఏ భాగానికి క్షయ వ్యాధి హాని కలిగిస్తుంది?

1) ఊపిరితిత్తులు 2) మూత్రపిండాలు 3) కళ్లు 4) చెవులు

**60.** డయాలసిస్, రక్తమార్పిడికి వాడే నాళికలను ఏ పదార్థాలతో తయారుచేస్తారు?

1) పాలి ఇథిలీన్ 2) పాలి సిలికాన్ 3) పాలివినైల్ క్లోరైడ్ 4) పాలిబ్యుటీన్

**61.** కిందివాటిలో భూ పరిశీలన ఉపగ్రహం ఏది?

1) కల్పన – I 2) సరళ్ 3) కల్పన – I, సరళ్ 4) మంగళయాన్

**62.** భారతదేశంలో అతిచిన్న, తేలికైన తుపాకీ-

1) లయన్ 2) నిశాంత్ 3) నిడార్ 4) నిహాల్

**63.** ఇటీవల మరణించిన మైనేని హరిప్రసాద రావు భారతదేశంలోని ఏ అణువిద్యుత్ కేంద్రానికి మొదటి డైరెక్టర్‌గా వ్యవహరించారు?

1) కల్పకం 2) కాక్రపార 3) నరోరా 4) రావత్‌భాటా

**64.** భారతదేశంలో మధుమేహ వ్యాధి నివారణ కోసం రూపొందించిన మొదటి ఆయుర్వేద ఔషధాన్ని అభివృద్ధి చేసిన సంస్థ ఏది?

1) ICAR 2) CSIR 3) CCMB 4) NBRI

**65.** 'భారతదేశ కప్పల మనిషి' అని ఎవరిని పిలుస్తారు?

1) సత్యభామదాస్ బిజు 2) రంజిత్ కుమార్ వర్మ

3) రమణ ఎస్. శర్మ 4) రఘువరన్ దాస్ బిజు

**66.** న్యూక్లియర్ రియాక్టర్‌ను విస్ఫోటక దశ నుంచి కాపాడటానికి వాడే పదార్థాలు-

1) కాడ్మియం కడ్డీలు 2) కార్బన్ కడ్డీలు

3) భారజలం 4) అల్యూమినియం కడ్డీలు

**67.** కారులో వేలాడదీసిన స్ప్రింగ్‌కి కట్టిన బరువు కంపనాలు చేస్తుంది. కారు రోడ్డుపై త్వరణాన్ని పొందితే భారం కంపన పౌనఃపున్యం-

1) పెరుగుతుంది 2) మారదు 3) తగ్గుతుంది 4) శూన్యం

**68.** రెండు మీటర్ల పొడవున్న ఒక వ్యక్తి నిలువుటద్దంలో తన పూర్తి ప్రతిబింబం చూసుకోవాలనుకున్నాడు. అయితే దర్పణం ఎంత పొడవు ఉండాలి?

1) 4 మీ. 2) 2 మీ. 3) 1 మీ. 4) 0.5 మీ.

**69.** ఆకాశంలోని నీలి రంగుకు కారణం-

1) కాంతి పరావర్తనం 2) కాంతి వక్రీభవనం 3) కాంతి వివర్తనం 4) కాంతి పరిక్షేపణం

**70.** 'డెసిబెల్' దేనికి కొలమానం?

1) ధ్వని తీవ్రత 2) ధ్వని పౌనఃపున్యం 3) ధ్వని వేగం 4) ఏదీకాదు

**71.** స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడి ఉంటుంది?

1) పీడనం పెరిగితే ద్రవీభవన స్థానం తగ్గుతుంది.

2) పీడనం పెరిగితే ద్రవీభవన స్థానం పెరుగుతుంది.

3) పీడనానికి, ద్రవీభవన స్థానానికి సంబంధం లేదు.

4) పీడనం తగ్గితే, ద్రవీభవన స్థానం మారదు.

**72.** భోపాల్ గ్యాస్ దుర్ఘటన ఏ వాయువు వల్ల జరిగింది?

1) క్లోరో ఫ్లోరో కార్బన్‌లు 2) మీథేన్ వాయువు

3) మిథైల్–ఐసో–సైనేట్ 4) క్లోరో మీథేన్

**73.** ఫ్లోరోసెంట్ బల్బుల్లో ఉపయోగించేది-

1) కాపర్ 2) మెర్క్యురీ 3) నికెల్ 4) జింక్

**74.** ఆభరణాల తయారీలో బంగారంతో కలిపే లోహం ఏది?

1) జింక్ 2) రాగి 3) వెండి 4) ఇనుము

**75.** అధిక సల్ఫర్ డయాక్సైడ్ వల్ల శరీరంలోని ఏ భాగానికి ఎక్కువ బాధ కలుగుతుంది?

1) ఊపిరితిత్తులు 2) గుండె 3) మెదడు 4) కడుపు

**76.** **ప్రకటనలు**: అన్ని అడవులు బస్సులు, అన్ని పుస్తకాలు బస్సులు, అన్ని పండ్లు పుస్తకాలు

**ముగింపు**: A. కొన్ని పండ్లు అడవులు

B. కొన్ని బస్సులు పుస్తకాలు

C. కొన్ని బస్సులు అడవులు

D. అన్ని పండ్లు బస్సులు

1) A, B, C సరిపోతాయి 2) A, B, D మాత్రమే సరిపోతాయి

3) B, C, D సరిపోతాయి 4) A, B, C, D అన్నీ సరిపోతాయి

**77.** ఒక వేటగాడిని నీ సంచిలో ఉన్న పక్షులు ఎన్ని అని అడగగా అతడు ఆరుతప్ప మిగతావన్నీ పావురాలు, ఆరు తప్ప మిగిలినవన్నీ చిలుకలు, ఆరుతప్ప మిగిలినవన్నీ బాతులు అని చెబితే ఆ సంచిలో ఉన్న పక్షులు ఎన్ని?

1) 9 2) 18 3) 27 4) 36

**78 – 80:** రాముడు, లక్ష్మణుడు, కృష్ణుడు, సీత, లక్ష్మి, కామాక్షి అనే ఆరుగురు ఒకరికొకరు అభిముఖంగా వృత్తాకారంలో కిందివిధంగా కూర్చొని ఉన్నారు.

★ రాముడికి ఎదురుగా లక్ష్మణుడు

★ కామాక్షి కృష్ణుడికి కుడివైపున ఉంది

★ లక్ష్మి, కామాక్షి మధ్య రాముడు ఉన్నాడు

★ కామాక్షికి ఎదురుగా సీత ఉంది

**78.** కృష్ణుడికి ఎదురుగా ఎవరు ఉన్నారు?

1) లక్ష్మి 2) సీత 3) లక్ష్మణుడు 4) రాముడు

**79.** సీతకు కుడి వైపున ఎవరు ఉన్నారు?

1) కృష్ణుడు 2) లక్ష్మణుడు 3) కామాక్షి 4) రాముడు

**80.** లక్ష్మికి ఎడమ వైపున ఉన్న వారెవరు?

1) రాముడు 2) కృష్ణుడు 3) సీత 4) లక్ష్మణుడు

**81.** ఒకరోజు సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు మోక్షిత్, వేదకృష్ణ ఇద్దరూ ఒకరికి ఎదురుగా మరొకరు నిల్చొని మాట్లాడుతున్నారు. మోక్షిత్ నీడ అతడి కుడివైపున పడినప్పుడు వేదకృష్ణ ఏ దిక్కువైపు ముఖం చేసి నిల్చున్నాడు?

1) దక్షిణం 2) ఉత్తరం 3) పడమర 4) అసంపూర్ణం

**82.** 'ఈ అమ్మాయి నా తల్లి యొక్క మనవడి భార్య' అని రవి చెప్పాడు. ఆ అమ్మాయికి రవి ఏమవుతాడు?

1) తండ్రి 2) తాత 3) భర్త 4) మామ

**83.** కిందివాటిలో భిన్నమైన దాన్ని గుర్తించండి.

1)  2)  3)  4) 

**84.** PALE : LEAP : : POSH : ?

1) HSOP 2) POHS 3) SHOP 4) ఏదీకాదు

**85.** వాషింగ్టన్ : అమెరికా : : కైరో : ?

1) నైజీరియా 2) దక్షిణాఫ్రికా 3) ఈజిప్టు 4) కొలంబియా

**86.** 18 మంది విద్యార్థులున్న తరగతిలో 'వేద' చివరి నుంచి 6వ స్థానంలో ఉంటే మొదటి నుంచి ఏ స్థానంలో ఉంటుంది?

1) 12 2) 13 3) 14 4) 11

**87.** ఒక కోడ్ ప్రకారం PERFECT ను 'RGTHGEV' గా రాస్తే BROWN ను అదే కోడ్‌లో ఎలా రాస్తారు?

1) CTZXP 2) CSPXO 3) DTQYP 4) DSQYP

**88.** ప్రశ్నార్థకం గుర్తు వద్ద ఉండే అంకెను గుర్తించండి.




1) 2 2) 6 3) 8 4) 64

**89.** కిందివాటిలో భిన్నమైన దాన్ని గుర్తించండి.

8, 27, 64, 100, 125, 216, 343

1) 27 2) 100 3) 125 4) 343

**90.** $5 \times 4 \times 3 \times 2 = 4$; $4 \times 3 \times 2 \times 1 = 4$; $3 \times 2 \times 1 \times 0 = 4$ అయితే $3 \times 4 \times 2 \times 3 = ?$

1) 4 2) 3 3) 2 4) 1

**91.** కప్పని బల్లి, బల్లిని చేప, చేపను పాము, పాముని మచ్చ అని అంటే చేపలు పట్టేవాడు దేనికి చెందినవాడు?

1) పాము 2) మచ్చ 3) బల్లి 4) చేప

**92.** ఒక సంవత్సరంలో ఏ రెండు నెలలు ఒకే రకమైన క్యాలెండర్‌ను కలిగి ఉంటాయి?

1) జూన్, అక్టోబరు 2) ఏప్రిల్, నవంబరు 3) ఏప్రిల్, జులై 4) అక్టోబరు, డిసెంబరు

**93.** ఒక స్థానం నుంచి బయలుదేరిన మోహన్ కృష్ణ 3 కి.మీ. ఈశాన్య దిశగా నడిచి, కుడివైపుకు తిరిగి 4 కి.మీ. నడిచి, మళ్లీ కుడివైపుకి తిరిగి నడుస్తాడు. ప్రస్తుతం అతడు ఏ దిశలో ఉన్నాడు?

1) దక్షిణం 2) నైరుతి 3) ఆగ్నేయం 4) తూర్పు

**94 – 95:**




**94.** y = .......................

1) 42 2) 420 3) 48 4) 336

**95.** x విలువ = ......................

1) 36 2) 47 3) 48 4) 42

**96.** బ్రిటిష్ ప్రభుత్వానికి సహకరించిన మొదటి మహమ్మదీయ నాయకుడు ఎవరు?

1) సయ్యద్ అహ్మద్ ఖాన్ 2) అగాఖాన్

3) మహ్మద్ ముఫ్తీ 4) మహ్మద్ ఆలీ జిన్నా

**97.** గాంధీజీ భారతదేశంలో ప్రారంభించిన మొదటి సత్యాగ్రహం ఏది?

1) ఖేరా 2) అహ్మదాబాద్ 3) చంపారన్ 4) బార్డోలి

**98.** కిందివారిలో 'కాకోరి' కేసులో ఉరిశిక్షకు గురైనవారు ఎవరు?

1) బి.కె. దత్ 2) అష్ఫాకుల్లా 3) జతిన్ దాస్ 4) భగత్ సింగ్

**99.** 'స్వరాజ్యం నా జన్మహక్కు' అని బాలగంగాధర్ తిలక్ ఎప్పుడు ప్రకటించారు?

1) 1912 2) 1914 3) 1916 4) 1918

**100.** మొదటి రౌండ్ టేబుల్ సమావేశ కాలంలో బ్రిటిష్ వైస్రాయ్‌గా పని చేసినవారు ఎవరు?

1) వెల్లింగ్ టన్ 2) లార్డ్ ఇర్విన్

3) రీడింగ్ 4) లార్డ్ హార్డింగ్

**101.** 'చిట్టగాంగ్ ఆయుధ కర్మాగార దోపిడీ'ని నిర్వహించింది ఎవరు?

1) భగత్‌సింగ్ 2) సూర్యాసేన్ 3) రాజ్‌గురు 4) శచీంద్ర సన్యాల్

**102.** భారత జాతీయ కాంగ్రెస్ మొదటి మహిళా అధ్యక్షురాలు ఎవరు?

1) రాజ్‌కుమారి అమృత కౌర్ 2) అనిబిసెంట్

3) సరోజినీ నాయుడు 4) సుచేత కృపలాని

**103.** ఆధునిక భారతదేశ ప్రథమ రాజనీతిజ్ఞుడిగా పేరు పొందినవారు-

1) మహాత్మా గాంధీ 2) గోపాలకృష్ణ గోఖలే

3) దాదాభాయ్ నౌరోజీ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

**104.** 'యుగాంతర్' అనే విప్లవ సంస్థను ఎవరు స్థాపించారు?

1) సూర్యసేన్ 2) జతిన్ ముఖర్జీ

3) భగత్‌సింగ్ 4) సచీంద్ర సన్యాల్

**105.** రిప్పన్ కాలంలో మొదటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితుడైన భారతీయుడు ఎవరు?

1) ఆర్.సి. మిట్టల్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్

3) చార్ సిన్హా 4) సరబ్‌జీ రాణా

**106.** భారతదేశంలో హత్యకు గురైన వైస్రాయ్ ఎవరు?

1) లార్డ్ హార్డింగ్ 2) లార్డ్ డల్హౌసీ 3) లార్డ్ రిప్పన్ 4) లార్డ్ మేయో

**107.** 'మన మట్టి, మన నీరు, మన సంకల్పం' అనే బృహత్తర కార్యక్రమాన్ని ఏ ప్రాంతం నుంచి ప్రారంభించారు?

1) వేంపల్లె 2) నారావారి పల్లె 3) కుప్పం 4) తిరుపతి

**108.** ఆంధ్రప్రదేశ్ రాజధాని బృహత్తర ప్రణాళికలో ఏ ప్రాంతాన్ని బహుళార్ధ రవాణా ప్రాంతంగా అభివృద్ధి పరచనున్నారు?

1) నందిగామ 2) పామర్రు 3) గుడివాడ 4) సత్తెనపల్లి

**109.** నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయనగరం జిల్లాలో అక్షరాస్యత శాతం ఎంత?

1) 61.74% 2) 58.89% 3) 63.08% 4) 59.97%

**110.** ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థను ఆంధ్రప్రదేశ్‌లోని ఏ నగరంలో ఏర్పాటు చేశారు?

1) విశాఖపట్నం 2) విజయవాడ 3) తిరుపతి 4) కాకినాడ

**111.** ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూ యూనివర్సిటీని ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు?

1) గుంటూరు 2) నెల్లూరు 3) కర్నూలు 4) కడప

**112.** కిందివాటిలో పదో షెడ్యూల్‌కు సంబంధించి సరికాని సంస్థను గుర్తించండి.

1) ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీ

2) ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ

3) తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణా కేంద్రం

4) ఆంధ్రప్రదేశ్ మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**113.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనలో రాష్ట్రానికి కేటాయించిన ఐపీఎస్ పోస్టుల సంఖ్య -

1) 144 2) 121 3) 133 4) 82

**114.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 2015 – 16 సంవత్సరానికి ఆర్థిక లోటు శాతం ఎంత?

1) 0.79% 2) 0.81% 3) 0.69% 4) 0.71%

**115.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంత అభివృద్ధి మండలి మొదటి కమీషనర్‌గా ఎవరిని నియమించారు?

1) శ్రీకాంత్ 2) శ్రీధర్ 3) నారాయణ 4) రవీంద్ర

**116.** 2014 ఆంధ్రప్రదేశ్ సామాజిక, ఆర్థిక, కుల గణన ప్రకారం కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) 84.28 లక్షల కుటుంబాలు పక్కా ఇళ్లలో జీవిస్తున్నాయి.

2) రెండు పంటలకు నీటి సౌకర్యం ఉన్న భూమి 36% ఉంది.

3) గ్రామీణ ప్రాంతాల్లో 37.85% మంది నిరక్షరాస్యులు.

4) 85% మంది సెల్‌ఫోన్‌లు వినియోగిస్తున్నారు.

**117.** జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) హైదరాబాద్ 2) న్యూదిల్లీ 3) కోల్‌కతా 4) చెన్నై

**118.** కిందివాటిలో గ్రామీణ అవ్యవస్థీకృత రంగంలో భాగమైనవి.

1) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 2) నాబార్డ్

3) వాణిజ్య బ్యాంకులు 4) రుణదాతలు

**119.** సమాజంలో స్త్రీల స్థితిని మార్చే సామాజిక అస్థిత్వ ఉద్యమం ఏమిటి?

1) ఫెమినిజం 2) గైనిజం 3) సోషలిజం 4) అన్నీ

**120.** కిందివాటిలో స్వయం సహాయక సంఘాల్లో లేని పథకం ఏది?

1) సమగ్ర గిరిజన అభివృద్ధి 2) డ్వాక్రా

3) మైనారిటీ వర్గాల మహిళా గ్రూపులు 4) పోటీ పరీక్షల శిక్షణ

**121.** కిందివాటిలో చిల్లర నగదు పుస్తకం నిల్వ ఏది?

1) అప్పు 2) ఆదాయం 3) ఖర్చు 4) ఆస్తి

**122.** గుడ్‌విల్ ఖాతాను ఏ ఖాతాగా వర్గీకరిస్తారు?

1) వాస్తవిక 2) నామమాత్రపు 3) వ్యక్తిగత 4) అనామతు

**123.** జిల్లాల్లో 'డ్వాక్రా' పథకానికి సంబంధించిన కార్యక్రమాలను ఎవరు సమీక్షిస్తారు?

1) జిల్లా మహిళా ప్రాజెక్టు అధికారి 2) జిల్లా కలెక్టర్

3) జిల్లా ఇన్‌చార్జి మంత్రి 4) జిల్లా జాయింట్ కలెక్టర్

**124.** లింగ నిర్ధారణ నిషేధ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1994 2) 1996 3) 1986 4) 1987

**125.** ఆంధ్రప్రదేశ్‌లో ఏ వర్గ ప్రాతినిధ్యం స్వయం సహాయక గ్రూపుల్లో అధికంగా ఉంది?

1) షెడ్యూల్డ్ తెగలు 2) షెడ్యూల్డ్ కులాలు

3) వెనుకబడిన తరగతులు 4) మైనారిటీలు

**126.** 'సమాజ ఆధారిత సంస్థలు – సమాజ వ్యవస్థీకరణ' పితామహుడిగా ఎవరిని పరిగణిస్తారు?

1) సౌల్ అలెన్‌స్కీ 2) రోత్‌మాన్ 3) దుర్కీ హెయిమ్ 4) ఎం.ఎన్. శ్రీనివాస్

**127.** రాష్ట్రంలో అత్యున్నత సహకార మార్కెటింగ్ వ్యవస్థ ఏది?

1) MARKFED 2) APCOB 3) APCO 4) HACA

**128.** ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రనేలల శాతం ఎంత?

1) 66% 2) 25% 3) 10% 4) 46%

**129.** పంటల బీమాను ప్రవేశపెట్టిన సంస్థ ఏది?

1) జీవిత బీమా 2) జనరల్ ఇన్సూరెన్స్

3) బిర్లా సన్‌లైఫ్ 4) యూటీఐ లైఫ్ ఇన్సూరెన్స్

**130.** భారతదేశంలో సహకార సంఘాలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి?

1) 1904 2) 1912 3) 1907 4) 1915

**131.** కిందివాటిలో సరైన దాన్ని గుర్తించండి.

1) నాబార్డ్ – 1982 2) గ్రామీణ బ్యాంకులు – 1975

3) ఆప్‌కాబ్ – 1963 4) అన్నీ

**132.** వైద్యనాథన్ కమిటీ కిందివాటిలో ఏ అంశం గురించి అధ్యయనం చేసింది?

1) గ్రామీణ బ్యాంకులు 2) ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు

3) గమన నిర్దేశ బ్యాంకు పథకం 4) ఏదీకాదు

**133.** భూ సంస్కరణలను అమలుచేసిన మొదటి రాష్ట్రం ఏది?

1) కేరళ 2) పశ్చిమ బంగా 3) పంజాబ్ 4) ఆంధ్రప్రదేశ్

**134.** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారి శాతం ఎంత?

1) 63% 2) 75% 3) 53% 4) 43%

**135.** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రారంభించిన పథకం ఏది?

1) ప్రధానమంత్రి ఉపాధి కల్పన 2) జాతీయ ఉపాధి కల్పన

3) అటల్ ఉపాధి కల్పన 4) దీన్‌దయాళ్ ఉపాధి కల్పన

**136.** 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అనే నినాదాన్ని ఇచ్చినవారు-

1) ఎన్.టి. రామారావు 2) తెన్నేటి విశ్వనాథం

3) వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 4) ఎవరూ కాదు

**137.** కిందివాటిలో ఆంధ్రప్రదేశ్‌లో 'ఆగ్‌మార్క్' ప్రయోగ కేంద్రం లేని ప్రాంతం ఏది?

1) సామర్లకోట 2) ప్రొద్దుటూరు 3) గుంటూరు 4) తెనాలి

**138.** 'ఇందిర ప్రభ' కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2004, నవంబరు 9 2) 2005, జనవరి 26

3) 2004, డిసెంబరు 1 4) 2007, మే 27

**139.** భూదానోద్యమం ఎప్పుడు ప్రారంభమైంది?

1) 1951, ఏప్రిల్ 13 2) 1951, ఏప్రిల్ 11

3) 1951, ఏప్రిల్ 18 4) 1951, ఏప్రిల్ 1

**140.** గిరిజన చట్టాల్లో మార్పులు చేసే అధికారం ఎవరికి ఉంది?

1) ముఖ్యమంత్రి 2) గవర్నర్ 3) రాష్ట్రపతి 4) హైకోర్టు

**141.** 'సమగ్ర ఆవాస్ యోజన' ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గ్రామీణులకు పక్కా ఇళ్లు నిర్మించడం

2) నీటి సరఫరా

3) డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడం

4) అన్నీ

**142.** వందేమాతరం స్కీంకు సంబంధించి కిందివాటిలో సరైంది.

1) గర్భిణిల సంరక్షణ 2) వేతన, ఉపాధి కల్పన

3) పేదవారికి ఆహారభద్రత 4) ఏదీకాదు

**143.** 'స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ పథకాన్ని' ఏ ప్రణాళికా కాలంలో ప్రవేశపెట్టారు?

1) 10వ 2) 12వ 3) 11వ 4) 13వ

**144.** 'ప్రధానమంత్రి జనధన్ యోజన' పథకాన్ని ప్రారంభించిన అయిదు నెలల్లోనే దేశవ్యాప్తంగా ఎన్ని అకౌంట్లు తెరిచారు?

1) 15.59 కోట్లు 2) 16 కోట్లు 3) 17 కోట్లు 4) 18.5 కోట్లు

**145.** 2015 – 16 రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తిలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల వాటా ఎంత?

1) 25% 2) 27% 3) 28% 4) 29%

**146.** సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1960 – 61 2) 1962 – 63 3) 1963 – 64 4) 1965 – 66

**147.** పేదరిక నిర్మూలనకు గ్రామీణ ప్రజల ఆదాయ స్థాయిని పెంచుతూ గ్రామాల కనీస అవసరాలైన తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, పారిశుద్ధ్యం కల్పించడం ఏ పథకం ముఖ్య ఉద్దేశం?

1) కనీస అవసరాల కార్యక్రమం

2) 20 సూత్రాల పథకం

3) కమాండ్ ఏరియా అభివృద్ధి పథకం

4) కరవు ప్రాంతాల అభివృద్ధి పథకం

**148.** మెట్ట ప్రాంతాల అభివృద్ధి పథకం ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) భూగర్భ జలాల అభివృద్ధి 2) గ్రామీణ ఉపాధి

3) నీటిపారుదల వినియోగం 4) ఏదీకాదు

**149.** పంచాయతీ కార్యదర్శులపై పరిపాలనా నియంత్రణ చేసేది ఎవరు?

1) మండల పరిషత్ అభివృద్ధి అధికారి

2) మండల అధ్యక్షుడు

3) మండల రెవెన్యూ అధికారి

4) మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు

**150.** ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా సమగ్ర పంచాయతీ చట్టాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1956 2) 1964 3) 1972 4) 1996

## సమాధానాలు

1-3; 2-1; 3-3; 4-1; 5-1; 6-2; 7-1; 8-3; 9-2; 10-3; 11-1; 12-2; 13-4; 14-2; 15-3; 16-2; 17-4; 18-3; 19-2; 20-2; 21-2; 22-2; 23-1; 24-2; 25-1; 26-2; 27-3; 28-1; 29-2; 30-1; 31-1; 32-1; 33-4; 34-1; 35-1; 36-1; 37-1; 38-2; 39-2; 40-2; 41-1; 42-1; 43-2; 44-3; 45-1; 46-1; 47-3; 48-2; 49-1; 50-1; 51-2; 52-1; 53-2; 54-2; 55-2; 56-2; 57-1; 58-3; 59-1; 60-2; 61-3; 62-3; 63-1; 64-2; 65-1; 66-1; 67-2; 68-3; 69-4; 70-1; 71-1; 72-3; 73-2; 74-2; 75-1; 76-3; 77-1; 78-1; 79-2; 80-1; 81-1; 82-4; 83-4; 84-3; 85-3; 86-2; 87-3; 88-3; 89-2; 90-3; 91-1; 92-3; 93-2; 94-4; 95-4; 96-1; 97-3; 98-2; 99-3; 100-2; 101-2; 102-2; 103-2; 104-2; 105-1; 106-4; 107-2; 108-2; 109-2; 110-2; 111-3; 112-4; 113-1; 114-3; 115-1; 116-4; 117-2; 118-4; 119-1; 120-4; 121-4; 122-1; 123-1; 124-1; 125-1; 126-1; 127-1; 128-1; 129-2; 130-1; 131-4; 132-2; 133-1; 134-1; 135-1; 136-2; 137-4; 138-1; 139-3; 140-2; 141-4; 142-1; 143-2; 144-1; 145-4; 146-1; 147-1; 148-1; 149-1; 150-2.

**(ఈ ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞా స్టడీ సర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది.)**

www.eenadupratibha.net
www.eenadupratibha.net